కా : మాఫ్‌కీ జీయే బాస్ ! అ డబ్బు తీసుకొని వస్తున్న సమయంలో ఎవడో రౌడీ రాణాంటూ వాడు ! మమ్ములను చిత్తు చిత్తుగా కొట్టి వజ్రాలు బాక్స్ తీసుకువెళ్ళేడు బాస్ !

భ : హు ఈస్ దట్ రాస్కెల్ ఎవడ్రా పండిపోయినా ముసలివాడా లేక పడుసు వాడా ప్రాణాల మీద తీపి లేదంటాన్న.

నాగ : పడుసువాడే బాస్ ! మిమ్మలనే నమ్ముకున్నాము. మీరే దిక్కు పాల ముంచిన నీట ముంచినా మీదే భారం !

భ : ఎక్కడరా వాడు ఉండేది.

కా : మన పేటలోనే బాస్ !

నా : మన మామూలు వసూలు చేసే వీధిలో వుంటున్నాడు !

(బయటనుండి అబ్దుల్ సర్దార్ ప్రవేశం)

స : అవును భగవాన్ రోజుకి రోజుకి వాడు మన అనుచరులను చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. మనం చేసే పనులకు వాడు అడ్డుపడుతున్నాడు ?

భ : ఊ. ఈస్ దట్ బాస్టడ్ !

అ : బ్రహ్మానాయుడు కాలనీలోకి వచ్చినాడు?

భగ : ఈ భగవాన్ పేరు వింటే స్టేట్ మొదలుకోని కాలేజి కుర్ర దాని దగ్గరనుండి పండిపోయి ముసలివాడు వరకు గడ గడ లాడతారు?

కాద్ర ; వాడు అంతు మాడాలి బాస్

అ : బద్మాష్ చల్‌బాహ్యార్ !

స : వాడు అంతు చూడటానికి వాడు మామూలు మనిషి కాదురా అడవి సింహం ?

భ : అయితే వాడు మామూలుగా చావకూడదు. చాలా ప్రమా కరంగా చావాలి. అది చూసి మన సరిహద్దులోకి రావటాని భయపడి పోవాలి.

అ : దాస్ వాడికి ఆ సెంటర్‌లోనే క్రైమా కొట్టాలి. అప్పుడే మ అనుచరులకు అక్కడి జనం భయపడతారు?

నాగ : వాడ్ని చంపటం అంటే మామూలు విషయం కాదు బాస్!

కాద్రా: అగ్నికంటే మహాబలశాలిలా వున్నాడు బాస్ ! ఆ రాణా !

భగ : రాణా.... రాణా.... రాణా ఎవడురా ఆ రాణా వాడైమై మాఫియా కింగ్‌గా లేక ఇంద్రుడా చంద్రుడా ఆఫ్‌ట్రాల్ మామూలు వీధి రౌడీ వాడు.

స : మన పవర్‌కూడా తెలుసు వాడికి భగవాన్.

భగ : వాడు సి.ఐ.డి.నా లేక సి.బి.ఐ నాఎవడువాడు ఒకవేళ పోలీ వాడు అయితే స్మాష్ చేయండి ! అ.... సర్దార్ రేపు స్కూ బస్సును అటకాయించి డ్రైవర్ కండక్టర్‌ని చంపి 57 మం స్త్రీలను ఆ బస్సును గుర్తు తెలియని చోటకి హైజాక్ చేయాలి

స : అలాగే

భగ : మన సుప్రిమ్ కమాండర్ కోబ్రా ఈ పని నిన్ను చేయ న్నాడు. ఈ పని చేయగల సమర్థుడవు నివే కనుక ఓ.కె.

స : ఓ.కె. నా మీద వున్న నమ్మకానికి కోబ్రాకి థ్యాంక్స్ ?

భగ : 24 గంటల్లో 100 కోట్ల డాలర్లు స్విచ్ బ్యాంక్‌లో జ చేయాలన్ని సెంట్రల్ ఫోర్స్‌తో బందో బస్తుతో వెళ్ళ న్నారు. బాంబులుతో దాడిచేసి మన స్థావరాన్ని చేర్చాలి.

అ : వాటి గురించి ఫుర్ మత్తుకర్ నేను చూసుకొంటాను?

భగ : ఒక దెబ్బకు రెండు పనులు ముగించి పోవాలి బ్రీకే.

కాద్రా: ఆ రౌడీ రాణా మనమీద కన్ను వేసి వున్నాడు బాస్ !

భగ : నథింగ్ డూయిు వాడు సంగతి నేను చూసుకొంటాను !

స : అలాగే కేరళలో ఉన్న వీరప్పన్‌ను కలిపి కల్ప (తుపాకులు) ఆయుదాలు చూడమని చెప్పి వస్తా.

భ : గుడ్ ఐడియా సర్దార్ అతి త్వరగా ఆయుధాలు పంపించమని చెప్పు ఈ లోపు కోబ్నాకి ఈ విషయం తెలియజేస్తాను?

సర్దా: ఓ.కే ఆలాగే

అ : ఖుషికా బాత్ - నాగన్న

నా : దాదా

అ : రీటాను తీసక రా రా

కాద్రా: అలాగే దాదా? [లోపలికి రీటాను తీసుకొని వస్తారు]

అ : ఏ చోక్రీ మోమందరం బౌత్ ఖుషితో వున్నాము మా అందర్ని ఖుషి చెయ్యి రీటా సాచ్ఛ చోక్రీ.

హిందీ చిత్రం : పాట :

నమ్మక్ హలాల్ జమనే జనేమన్ హసీనా దిల్‌భార్

(బయటనుండి స్వప్న వస్తుంది)

సూ : స్వప్న ఎక్కడికెళ్ళావ్ ?

స్వ : కొంచెం పర్సనల్ పనుండి వెళ్ళాను నాన్నగారు

సూ : నేను పదిరోజులు లేకపోయేసరికి ఆ రౌడి రాణాని ప్రేమించా వని తెలిసింది. అదేనా పర్సనల్ పని తరతరాలుగా ఇంటి పరువుని కాపాడుకుంటు వచ్చాను.

స్వ : నేనేమి యింటి పరువు గంగపాలు చేయలేదే

సూ : చూడు తల్లీ వాడు నీదగ్గరవున్న ఆస్తినిచూసి నిన్ను ప్రేమించాడు. మన స్టైటస్‌కి తగ్గవాడ్ని తీసుకొచ్చి పెళ్ళి చేస్తాను

వాడ్ని మరిచిపో స్వప్న

స్వ : సారీ డాడీ నాకు కాబోయేభర్తగా అన్ని అర్హతలు అతని
ఉన్నాయి. అందుకే ప్రేమించాను అతనే నాభర్త

సూ : స్వప్నా

స్వ : యస్ డాడీ

సూ : ఓకే. ఇంతదూరం వచ్చినతరువాత నీ మనసు కష్టపెడత
నాకిష్టంలేదు అతన్ని నేను చూడాలి

స్వ : అలాగే డాడీ రేపు తీసుకువస్తాను (అంటూ లోపలికిపోతారు)
(బయటనుండి సర్దార్ ప్రవేశం)

స : హాయ్ సూర్య హౌవ్వార్ యూ

సూ ; ఏమిటి సర్దార్ ఈమధ్య ఒక అమ్మాయిని రేప్ చేశావని తె
సింది పైగా హత్యకూడా చేశావట

స : ఆ పడుచును చూడగానే ఆమె మొగుడుని చంపేశాను నన్ను
పిచ్చివాడ్ని చేసింది ఆమె అందం అంతే

సూ : అది నీకు అలవాటు అయిపోయింది

స : అది సరేనయ్యా మగడా ఇప్పుడు పోలీసులు గాలిస్తున్నారు
అదికాక మొన్న అంతమైన చిలక మిస్ మిస్ అయింది

సూ : ఈ డిఐజి పవర్ ఏమిటో నీకు తెలియదా ఈ పోలీసువాళ్ళను
ఎలా ఆట పట్టించాలో నాకు బాగా తెలుసు

స : అందుకే నీదగ్గరకు వచ్చింది .... కానీ....నాకు అర్థంకావడం
లేదు సూర్య

సూ : అందరికి అర్థమైతే పోలీసు చదరంగమని ఎందుకంటార
పిచ్చివాడా నేను రౌడీ పోలీసాఫీసర్ని

స : కానీ అవతల పవర్ ఫుల్ పోలీసు సింహాలు నామీదకు విరు
చుకుపడుతున్నారు

సూ : ఎలాంటి సింహాలనైనా పర్వాలేదు సర్దార్

స : వాళ్ళు అసలే క్రూరపోలీసులు

సూ : అయినా పర్వాలేదు మనదారికి వస్తారు నీవుపోయి గుడారంలో వున్న ఆయుధాలు కోబ్నాకి అప్పగించండి వీరప్పన్ పంపించాడు.

స : అలాగే

సూ : ఇలా దొడ్డిదారినపోయి చేర్చు (అంటూ యిద్దరూ చెరో ప్రక్కకు పోతారు)

[అది శ్రీహరి హాలుగది. అందంగా వుంటుంది శిరిషా బయటికి వెళ్ళబోయింది]

శ్రీ : వన్ మినిట్ శిరిషా

శి : ఏమిటి అన్నయ్య

శ్రీ : రేపు పెళ్ళివారు వస్తున్నారు

శి : సారీ అన్నయ్యా ఆ పెళ్ళి వార్ని చూడను ?

శ్రీ : శిరీషా

శి : అవును అన్నయ్య నన్ను చేసుకోబోయేవాడు మహారాజులా వుండాలి

శ్రీ : మహారాజునే చూశానమ్మా

శి : ఎవరన్నయ్యా ఆ మహారాజు

శ్రీ : అయితే వినువమ్మ

చిత్రం : డ్రైవర్ రాముడు

పాట : 5 ఏమని వర్ణించను

శి : ఎవరతను అన్నయ్యా

శ్రీ : ప్రతాప్

శి : అన్నయ్యా (ఆనందంగా)

శ్రీ : నిజమేనమ్మా నేను చెప్పింది

శి : మా మంచి అన్నయ్య (అంటూ ముద్దు పెట్టుకొంటుంది)

శ్రీ : యింత ఆనందాన్ని ఎప్పుడూ చూడలేదు ప్రతాప్‌ని ప్రేమిస్తు న్నావని నాతో ఎందుకు చెప్పలేదు

శి : సారీ అన్నయ్యా నీతో చెప్పి పెళ్ళికూడా చేసుకుందామను కున్నాము

శ్రీ : కానీ చెప్పలేకపోయారు

శి : అవును అన్నయ్యా

శ్రీ : పెళ్ళి అయ్యాక ఈ అన్నయ్యను మరిచిపోతావా లేక ముద్దు ముచ్చట్లతోనే

శి : ఛీ....పో అన్నయ్యా (అంటూ బయటకు వెళ్ళిపోబోయింది)

శ్రీ : శిరీషా ఎక్కడికి వెళ్ళేది ?

శి : మీబావగారి దగ్గరికి అన్నయ్యా

శ్రీ : జాగ్రత్త పెళ్ళి కావలసినదానివి ?

శి : అన్నయ్యా మేము కాబోయే భార్యాభర్తలం

శ్రీ : తొందపడితే

శి : అర్థమైంది అన్నయ్యా ప్రతాప్ వంటరిగా ఆ యింట్లో నాకు ఎవరూ లేరని బ్రతుకుతున్నాడు. తొందరపడటం జరిగితే పెళ్ళి చేసుకుంటాం

శ్రీ : సరేనమ్మా నీకు అంత నమ్మకం వున్నప్పుడు నేనుమాత్రం చేసేది ఏముంది పెండ్లిరోజు నాలుగు అక్షింతలు మాత్రమే వేసేవాడ్ని

శి : మాకు చిన్న ఉద్యోగం దొరికినా మూడు పువ్వులు ఆరు కాయ లుగా మా జీవితం సాగిస్తాం

శ్రీ : అయితే ఉద్యోగంకూడా దొరకలేదా

శి : లేదు అన్నయ్యా

శ్రీ : పిచ్చిదానా ప్రతాప్ పవర్ ఫుల్ ఉద్యోగం చేస్తున్నాడు

శి : నిజమా అన్నయ్యా

శ్రీ : అవునమ్మ....ఆ .... శిరీషా నేను నాలుగో తారీకున ఢిల్లీ వెళ తున్నాను

శి : అన్నయ్యా నువ్వు ఢిల్లీకి పోతే నేనో?

శ్రీ : (చిన్నగా నవ్వి) నువ్వెందుకమ్మా నాతో బావగారితో వెళ దువు గానిలే

శి : నీకంటే ముందే నేను వెళితే

శ్రీ : వాఁవ్వ ...నాకసలే బెంగలేదు నీకు దగ్గరగా వుండవచ్చు

శి : అప్పుడు.... పెళ్ళి విడతా అనే సామెత వుండదేమో ?

శ్రీ : శిరీషా కొన్ని అడ్వర్‌టయిజ్‌మెంటు చూశావో లేదో అందులో సమయానుకూలంగా రేట్లు మార్చబడును అని వుంది ఇదీ అంతే

శి : ఛీ....పో....అన్నయ్యా

శ్రీ : అలా ఆఫీసు దగ్గరకు వెళ్ళివస్తా ?

శి : అలాగే అన్నయ్యా

శ్రీ : రామ్మా డ్రాప్ చేస్తాను

శి . వద్దులే నేను పోతాను

శ్రీ : సరే (అంటూ జీబు తీసుకొని బయటికిపోతాడు)

[అది అందమైన పార్కు. రాణా, స్వప్న ఒకరువెనక ఒకరు అనుకొని కూర్చుంటారు]

రా : స్వప్న

స్వ : (నేలచూపులు చూస్తూ) ఊ....

8]

రా : ఏదైనా మాట్లాడు స్వప్న
స్వ : ఏం మాట్లాడను
రా : ఏదైనాసరే మాట్లాడు
స్వ : ఏదైనా అంటే
రా : ఏదో ఒకటి
స్వ : ఏదైనా ఒకటంటే
రా : ఏదైనా ఒకటి మాట్లాడు
స్వ : ఏదైనా ఒకటి ఎలా మాట్లాడను (అంటూ తిరిగి ఒకరిమొఖం ఒకరు చూసి ఒక్కసారిగా నవ్వుకున్నారు. రాజా ఆమె కళ్ళ ల్లోకి అలాగే చూడసాగాడు) ఏంటి నాకళ్ళంటే అంత ఇష్టమా చూస్తున్నావు ?
రా : నేను నీ కళ్ళని ఇలా చూసినప్పుడల్లా ఇదేప్రశ్న అడిగేదాని దానికి నేను ఏమని జవాబు చెప్పేవాడినో తెలుసా ?
స్వ : జ్ఞాపకం లేదు
రా : నేను ఇలా చూస్తుండగా కాలం ఆగిపోతే బాగుండును అనే వాడ్ని దానికి నువ్వు నవ్వేసి కాలతీతమైంది మహాప్రభో పదండి ఇంటికి అనేదానివి
స్వ : ఆరోజు చాలా భయపడిపోయాను. ఆ రౌడీబారినుండి నన్ను రక్షించకపోతే అప్పుడే నా శరీరం బలియిపోయేది అప్పుడే నీమీద నాప్రేమ రెట్టింపయింది నిజం చెప్పాలంటే నిన్ను ప్రేమించాను అనే కంటే ఆరాధించాను అంటే బాగుంటుంది
రా : (స్వప్నవైపు ప్రేమగా చూసి) స్వప్న (అంటూ ముద్దు పెట్టు కుంటాడు అరచేతిని)
స్వ : ఒక విషయం గుర్తుపెట్టుకో బతికున్నంతకాలం నిన్నే ప్రేమి స్తాను నీ క్షేమాన్ని కోరుకుంటాను నీడలా నీప్రక్కనే

టాను నీతోనే సుఖసౌఖ్యాలు అనుభవిస్తాను లేదా నీకోసం ప్రాణాలు యిస్తాను. ఇది నిజం దైవసాక్షిగా ముమ్మాటికి నిజం ఇది నువ్వే నా ప్రాణం

రా : వాట్

స్వ : యస్ నువ్వే నా హృదయం నువ్వే నా ఊపిరి నన్ను విడిచి వెళ్ళవుగా రాణా

రా : ఎప్పటికి నిన్ను విడిచి వెళ్ళను నువ్వు నా సొంతం నా సర్వస్వం నువ్వే స్వప్న

స్వ : ఏమండీ (అంటూ కౌగిలించుకుంటారు గాఢంగా) నిన్ను మా డాడీ తీసుకురమ్మన్నారు

రా : మీ డాడీకి నాతో ఏంపని ? ఎవడినయినా కైమా చేయాలా

స్వ : కాదు మహాప్రభూ మన పెళ్ళివిషయం మాట్లాడుకుంటానికి

రా : అయితే వస్తా....అవును స్వప్న వచ్చి ఏం మాట్లాడను ?

స్వ : నా శ్రాద్ధాం.... నా పిండాకూడు

రా : అలాగయితే పదా వస్తా

స్వ : అయ్యో తమరు మాట్లాడాలిసింది పెండ్లి విషయం

రా : సీదే ఎలా మాట్లాడాలా అని

స్వ : ఏముంది నేను మీ అమ్మాయి ప్రేమించుకున్నాం మా ఇద్దరికి పెండ్లి చేయండి అని

రా : స్వప్న నేను ఒక అనాధని నీకు తెలియనివిషయం కాదు అది కాక ఒక రౌడీని మీ డాడీ మనపెళ్ళికి ఒప్పుకుంటాడా ?

స్వ : ఒప్పుకోకపోతే కట్టుబట్టలతో నీతో వస్తాను

రా : మీనాన్న అంగీకరించకపోయినా ఆ దేవుడినైనా ఎదిరించి నిన్ను నా భాగస్వామిగా చేసుకుంటాను

స్వ : చాలు రాణా ఈ జన్మకి ఈ మమతానురాగాలు చాలు

రా : హాల్లో దేవి చాలాదూరం పోయారు

స్వ : నీచూపులోని చిలిపితనం మాటలోని మంచితనం చూసి మై
మరచిపోయాను

రా : రేపు పెళ్ళి అయిన తరువాత ఇలాగా మైమరచిపోతావా

స్వ : చాల్లే నీపోకిరిమాటలు మళ్ళీ కలుసుకుందాం

రా : అప్పుడే వెళ్ళిపోతున్నావా

స్వ : రేపు కలుసుకుందాం మా ఇంట్లో బై (అంటూ వెళ్ళిపోయింది

లైట్స్ ఆఫ్—లైట్స్ ఆన్

[అది అబ్దుల్ ఖాన్ రహస్య స్థావరం. అది ఒక పాడు బడిన బంగ్లా లోపల అండర్ గ్రౌండ్‌లో హాయిగా నిద్రపోతాడు: బయటనుండి కాబ్రా, నాగన్న ప్రవేశిస్తారు. వారి చేతిలో పేపర్ వుంటుంది]

నాగ : (కేకలు వేసుకుంటూ) దాదా....దాదా

అ : ఏమిట్రా యింత రాత్రివేళ వచ్చారు ?

కా : బాస్ దగ్గరికి వెళ్ళాలి (అత్రుతగా)

అ : యిప్పుడా....ఏమిట్రా ఏమైంది

నాగ : చాలా వార్తలున్నాయి ఇందులో ఒక వార్త

అ : దాసు గురించేనా డర్‌మన్

కా : లేదు దాదా చాలా విచిత్రమైన వార్త

అ : (కళ్ళు తుడుచుకొని) క్యారే క్యా లీఖాహైరే నాగు

నాగ : దాదా ఈ పేపర్ చూడు (అంటూ పేపర్ అందిస్తాడు)

అ : (కంగారుగా) ఏయ్ నాగన్నా కౌన్ హైరే ఏ సువ్వర్ కాబచ్చే

కా : అదే దాదా మాకు అర్థంకాక మీ దగ్గరకు వచ్చాము

అ : భగవాన్ కోపూచ్చేంగి చల్‌రే (అంటూ ముగ్గురూ బయటకు నడుస్తారు)భగవాన్ అలికిడి విని ఎ కె 47 తీసుకొని సిద్ధంగా

వుంటాడు ఒకపక్క బొచ్చెలో మంటవేసి వుంటుంది)

) : దాస్.... దాస్....(పిలుస్తాడు)

• : బాస్ ... బాస్.... బాస్ [గట్టిగా

[లోపల నుండి భగవాన్‌దాసు వచ్చి]

: ఏమిటి.... ఈ వేళప్పుడు వచ్చావు.

: చిత్రమైన వార్త వచ్చింది !

: చిత్రమైన వార్త ఎవరికి

: ఈ పేపర్ చూడు మాల్లుమ్ హెూతాహై ! [అంటూ పేపర్ అందిస్తారు దాస్ పేపర్ చూసి కళ్లు పెద్దవి చేసి ఎర్రగా మారతాయి పిడికలి బిగించి]

: ఎవడి క్రిచర్

: అంటే నువ్వు కాదా ! అ రౌడీ రాణా గాడేమో ?

: అయితే మాత్రము నా పేరునా జనాన్ని బెదిరించటానికి వాడికి ఎన్ని గుండెలు ఉన్నాయి !

ా ; మనలను దెబ్బ కొట్టడానికి బాస్

; వాడ్కి ఎంత ధైర్యం [అంటు మండుతున్న మంటలో పెట్రోలు కుమ్మరిస్తాడు అబ్దుల్

: ఎంత అవమానం ముందు వాడి అడ్రస్ తెలుసుకోండి వాడ్ని మంటు పెట్టాడండి నాగు.

కాద్రా: బాస్

: వెళ్ళండి ఎక్కడ వున్న సరే వాడి శవం నాకు కావాలి ?

ా : అలాగే బాస్ [అంటు బయటికి వడుస్తారు. రీటా వస్తాది]

: పాట ఆటతో కవ్వించు మా మనసు చికాకుగా వుంది. నీ శృంగారంతో ముంచెత్తు కమాన్.

బయట నుండి శిరీషా వస్తుంది

ప్రతాప్ హాలుగది బయట నుండి శిరీష ప్రవేశం

శి : హాయ్ ప్రతాప్

ప్ర : ఏయ్ శిరీషా ఎక్కడికి వెళ్ళావు !

శి : నిన్నంత త్వరగా చూస్తాననుకోలేదు ప్రతాప్

ప్ర : సర్లే.... కాఫీ....టీ....టిఫిన్ ఏమైన తీసుకొంటావా ?

శి : అతిధి మర్యాదలు చేస్తున్నావా అవన్ని నాకు వద్దు [ఇల్ల
కలయ చూచి అవును ఈ రోజు వంట చేసుకుంటున్నావా

ప్ర : మధ్యాహ్నం హొటల్ భోజనం రాత్రికి నిద్ర

శి : (కళ్ళలో బాధ) ఎందుకీ కష్టం— చెప్పు— హాయిగా
చేసుకోవచ్చుగా .

ప్ర : (మాట తప్పిస్తూ) శిరీషా.... ఈ మధ్య కాలంలో నా లై
లోకి బోల్డు కొత్త పుస్తకాలు వచ్చి చేరాయి చూస్తావా !

శి : (ఎక్కు పెట్టిన తుపాకిలా ఆమె అతని వైపు చూచి)
ఎంత కాలం నువ్వు పుస్తకాల పురుగువని తెలుసు....కానీ
జీవితం బోరు కొట్టడం లేదు. (ఏడ్చుతు) నన్నా శిక్షి
టానికి ఇదంత అయిన నేనేం తప్పు చేశానన్ని . ఈ శ
నాకు [ఏడుస్తూ]

ప్ర : శిరీషా (అంటు దగ్గరకు తీసుకోని ముద్దుపెట్టు కొంటాడు)

శి : ఛీ....పోండి.... ఎవరైనా వస్తారు ?

ప్ర : ఎవరు రారులే

శి : ఎవరు చూడరని వంటరిగా దొరికిందిలే ఇక మన యిష్ట
అంటావు అంతేనా.

ప్ర : యూ సిల్లీ లేడీ

శి : మనం త్వరగా పెళ్ళి చేసుకుందాము.

ప్ర : సినిమా కథలోను టి.వి. సీరియల్‌లోను ఇలాంటి ప్రేమలు పెళ్ళిల్లు బాగానే వుంటాయి. కాని.... ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే ?

అ : ఏమిటి ప్రాక్టికల్‌గా ఆలోచించేది మనం బ్రతక లేమా మనని మనం పోషించుకోలేమా

ప్ర ; ఏంటి అమ్మడు ఆసలు నువ్వేనా మాట్లాడుతున్నది ?

శి : ఎందుకు వచ్చింది అనుమానం !

ప్ర : ఎందుకంటే ఆ మధ్య కొద్దిగా ఉపన్యాసము ఇస్తె అందుకు అంటున్నాను.

శి : మన ప్రేమ చాలుగా హాయిగా బ్రతకటానికి (అదే పనిగా అమెనే చూస్తాడు) ఏయ్ .... ఏమిటి అలా కొత్తగా చూస్తున్నావు !

ప్ర : ఏమి లేదు

శి : నీ ముఖం ఏమి లేకపోవటం ఏమిటి నా గురించి ఆలోచిస్తున్నావు!

ప్ర : ఏమిటంత నమ్మకం !

శి : చెప్పానా.... నీ జీవితం నిండుగా పర్చుకున్నా నేను తప్ప నీ ఆలోచనల్లోకి వచ్చేంత చొరవ మరెవరికి వుంది.

ప్ర : శిరీషా నా మీద ఎంత ప్రేమను నింపుకున్నావు !

శి ; నీవు లేకపోతే నేను బ్రతకలేను ప్రతాప్ నా జీవితం నీకే అంకితం [అంటు గువ్వలాగా వదిగిపోయింది]

ప్ర : నువ్వు నా దానివి నీ మీద సర్వాధికారాలు నీవే

శి : అవునండీ నేను నీ దానివి నీవు నాకు కావాలి నీ మీద సర్వాధికారాలు నావే [అంటు గట్టిగ బంధిస్తుంది]

లైట్స్ ఆఫ్

అది మంత్రి పర్సనల్ రూం అందరు నిశ్శబ్దంగా వుంటా
పోలీసు అధికారులు మిలటరీ అధికారులు సి.బి.ఐ. అధికార
అందరు నిశ్శబ్దంగా వుంటారు మంత్రి ప్రవేశం]

మంత్రి: ఈ దేశపు శాంతి భద్రతల్ని పరిరక్షించటం లేదు దు
శక్తుల్ని అంత మొందించటం కోసం పాటుపడటంలేదు.
లా అండ్ ఆర్డర్ ఏమైంది. వెధవా పదవి కోసం కాదు నే
నేను ఈ పదవిలో వుంది ?

డి : సారి సాగ్!

మ : ఏ మాత్రం అలస్యం చేసినా మనం తట్టుకోలేనంత ప్ర
దాన్ని కలిగించే సంఘటనలు మన భారతదేశంలో జరు
తున్నాయి.

డి: మా ప్రయత్నాలు మేము చేస్తున్నాము సార్ !

మ : ఈ దేశం మీలాంటి అసమర్థులను పెంచి పోషిస్తున్న
దీని ఫలితమే ఈ అవమానం అని సరిపెట్టుకుంటాను.

డి : ఆ గ్యాంగ్ స్టార్‌ని పట్టుకోవటానికి అప్పటి నుంచి ఇప్పు
వరకు ప్రయత్నాలు జరుగుతున్నే వున్నాయి సార్.

మ : మనదేశ శాంతి భద్రతలన్నీ ఆ డిపార్టుమెంట్ కూడా క
చేయండి !

డి : ఇండియానే గడగడలాడిస్తున్న సార్

మ : కాలేజి లేడీస్‌ని కిడ్నాప్ చేయటం ఎంత దారుణం తెలు
స్టూడెంట్ స్ట్రైయిక్ మొదలుపెట్టితే రాష్ట్రాలేకాదు ఇండి
మొత్తం స్తంభించి పోయింది.

డి : వారికోసం గాలింపుచర్య జరుగుతున్నాయి సార్ !

మ : కానీ— పట్టుకోలేకపోయారు కిల్లర్ వీరప్పన్ ఇలా ఎ
మంది దేశాన్ని కబళించాలి చెప్పండి ?

శ్రీహరి: చీకటిలో అలికిడిని బట్టి శత్రువులను అంచనవేసి కాల్చ

వారు ఆయుధం లేకుండా 20 మందిని సైతం మట్టికరిపించ
గల యోధులు కావాలి. సార్

మంత్రి : అలాంటివ్యక్తు లు ఏ డిపార్టుమెంట్‌లో ఉన్నారు (అందరూ
మౌనంగా ఉన్నారు) మీ డిపార్టుమెంట్ వల్ల ప్రభుత్వం
పరువు పోయింది

శ్రీ : ఒకే ముష్టిఘాతంతో మొఖాన్ని పచ్చడి చేయగల సమర్థులు
కావాలి సార్

డిఐ : అ గ్యాంగ్ స్టార్స్ పట్టుకోవటానికి శతవిధాల ప్రయత్నాలు
జరుగుతున్నాయి సార్

మం : యింతమంది ఉండి అ మాఫియా గ్యాంగ్‌ను పట్టుకోలేక
పోతున్నారు

శ్రీ : మానుంచి సీక్రేట్ ధర్యాప్తు చేస్తున్నాము

మం : దర్యాప్తుకాదు కావలసింది ఈహత్యాకాండలు రూపుమాపండి
మనదేశంలో ప్రమాదాలు జరగకుండా పూర్తిచేసుకువచ్చే
సీక్రేట్ బ్రాంచి వారికి ఈ కేసు విషయంలో ధర్యాప్తు
చేపట్టాలి.

శ్రీ : ఒకే సార్

మం : మీరు ఎలాంటి యోధుయి కావాలో, ఆల్ డిపార్టుమెంట్‌లో
చూసి తీసుకోండి ఈ మరణకాండను రూపుమాపండి ఈసమా
వేశం ఇంతటిలో ముగిస్తున్నాను సిబిఐ కి అప్పగిస్తున్నాను
(సభ ముగించి పోయింది)

[అది స్వప్న పర్సనల్ రూం లోపల స్వప్న పుస్తకం తిర
గేస్తు వుంటుంది బయటనుండి అబ్దుల్ భగవాన్ ప్రవేశం]

భగ : మిస్ స్వప్నదేవి

9]

స్వ : ఎవరు మీరు

భగ : నువ్వు తెలివైనదానివి వృద్ధిలోకి రావాల్సినదానివి. నీ తెల్ల తేటలను ఎంత సక్రమంగా వినియోగిస్తే అంత అభివృద్ధిలో వస్తావ్ ?.

అ : అరే మాకే ఎవరు అని అడుగుతావు నీకి గుండె ఆగిపోయిం బేటీ ?

స్వ : అరటికాయి తొక్కకాదు ముందు తెలుగుభాష చక్క నేర్చుకో ?

భగ : భగవాన్‌దాస్

స్వ : భగవాన్‌దాస్ అంటే

భగ : ఎవరిపేరు వింటే కదిలేకాలం ఆగిపోతుందో ఎవరు వస్తునా రంటే కన్యపిల్లలు భయపడతారో ఆ బ్లాక్ కొబ్నాస్ సుప్రీ భగవాన్‌దాస్ హా...హా....హా

స్వ : వాతో మీకేమి పని

అ : ఆ డ్రాల్స్ గొడవలు నీకి ఎందుకు బేటీ వాటి వెనక ఎలాం పెద్ద ముఠా వుందో ఎందరు పెద్దమనుషులున్నారో నీ తెలియదు

స్వ : దేశంలో ఎన్నో అనర్థాలు అన్యాయాలు అక్రమాలు చేస్తున మీలాంటి వాళ్ళగురించి బట్టబయలు చేయగలను

భగ : దివినుంచి భువికి దిగివచ్చిన దేవతవి అనుకొంటే నీ అం అమాయకురాలు లేదు....వుండదు—కొన్ని విషయాల్లో త దూరిస్తే తల తెగిపోయే ప్రమాదంకూడా వుంది జాగ్రత్త

అ : అనవసర విషయాల జోలికి పెద్దల వ్యవహారాల్లోకి వెళ కూడదు బేటి ?

: తెలియదు సార్ మీకు తెలిస్తే చెప్పండి పోలీసులకుపని సులువవుతుంది ఎన్నో బ్రతుకులు బాగుపడతాయి మాదకద్రవ్యాలు అమ్మాయిల కిడ్నాపులు సరఫరా చేస్తున్న ముఠా ఆట కట్టిస్తాను మీ బండారాన్ని బయట పెడతాను

: ఓహో.... వీరనారిమణి అని పేరు సంపాదించాలనుకున్నా వన్నమాట. అడ్రస్ లేకుండా పోతావు బీకేర్

: మీరెలా అనుకున్నా నాకు అభ్యంతరంలేదు

: ఉండేలు దెబ్బ రుచికూడా చూద్దువ్వగాని పిల్లకాకి

: అదీ చూస్తాను నమస్తే నమస్కారం పెట్టింది

: వేచి జాలసున్నా

: నైయి సున్నేంగే చల్ బాహర్ గెట్ హేట్ ఐసే

: ఆలోచించుకో తరువాత బాధపడతావు

[ఇద్దరూ ఆమెను చూస్తూ బయటికొస్తారు]

రెండవరంగం సమాప్తం

మూడవ రంగము

[అది సర్దార్ రహస్య స్థావరం. పెద్ద మర్రిచెట్టుతొర్రలో నుండి అండర్ గ్రౌండ్‌కి పోవాలి నడుముకి బుల్లెట్ ట్రూప్ ఉంటుంది. ఒకప్రక్క పెద్దపులిబొమ్మ ఉంటుంది. వాగస కాద్రా చెరోప్రక్కన నిలబడి వుంటారు. భగవాన్‌దాస అబ్దుల్‌ఖాన్ ప్రవేశం]

భగ : హలో సర్దార్ నీ పథకం ఎంతవరకు వచ్చింది

స : ఒకదెబ్బకు రెండుపిట్టలు స్మాష్ కావాలి లేదా కిడ్నాప్

అ : అసలే రాణాగాడితో రిస్కుతో వుంటే వీడెవడు

స : మనం చేసిన మారణకాండను అరికట్టించటానికి కంకణం కట్టుకున్న సిబిఐ ఆఫీసర్ శ్రీహరి

అ : అబిక్యా కర్నాహై

స : ముందు ఈ రౌడీరాణాని అడ్రస్ లేకుండా చేయాలి. మన దారికి అడ్డులేకుండా పోతాడు

భగ : సర్దార్ ఇప్పుడు కొబ్రాస్ గ్యాంగ్ మీద ప్రభుత్వం నిగావేసి వున్నది బ్లాక్ కొబ్రాని పట్టుకోవటానికి స్పెషల్ ఆఫీసర్‌ని ఎన్నుకున్నారు మరొకడు అర్థంకాలేదు వాడు ఎవడైనది త్వరగా తెలుసుకోవాలి ?

స : ఇప్పుడు మన కర్తవ్యం ఏమిటి ?

భగ : సర్దార్ నీ పథకం చెప్పు

స : ముందు మనదారికి అడ్డపడుతున్న రౌడీరాణాని లేపేయాలి

అ : సిబిఐ ఆఫీసర్ శ్రీహరినికూడ లేపేయ్యాలి

భగ : వెల్ సెడ్ సర్దార్ ప్లాన్ బాగుంది శ్రీహరిని హత్య చెయ్యటం పెద్దపనికాదు ఇప్పుడు వచ్చిన చిక్కంతా ఆ ఇద్దరివల్లే

కా : బాస్ వాళ్ళ ఇద్దర్ని అంతంచేసి శంకరగిరిమాన్యాలు పట్టిస్తాం

నాగ : అవును బాస్ వాడి రక్తంలో వీరతిలకం దిద్దుతాము

భగ : వాళ్ళను చంపటం మీవల్ల ఏమౌతుంది

స : శ్రీహరి ప్రాణాలు ఎరగాపెట్టి డిపార్ట్‌మెంట్‌వి ఒక ఆట ఆడించవచ్చు.

భగ : ఎగ్జాక్ట్‌లీ కరెక్టు అప్పుడు ఇండియా మొత్తం గడగడలాడింది హ....హ ...

అ : స్పెషల్ ఆఫీసర్‌లేకాదు వాళ్ళను పుట్టించిన ఆ బ్రహ్మకూడా ఏమీ చేయలేడు

స : మన రౌడీ చదరంగంలో ఒక్కొక్క పామును వరుసగా పైకి పంపిద్దాం

భగ : కొబ్రా

కా : బాస్

భగ : సర్దార్ ప్లాన్ అర్థమైందిగా వెళ్ళి ఆ శ్రీహరిని ఈడ్చుకురండి వెళ్ళండి

నాగ : అలాగే బాస్ (అంటూ బయటకు నడుస్తారు)

భగ : సర్దార్ మళ్ళీ కలుసుకుందాం వస్తాను

స : ఆగు దాస శత్రువులను మట్టుపెట్టడానికి వజ్రాయుధంలాంటి ఐడియా దొరికినప్పుడు ఎక్కడికి వెళ్ళేది కమాన్ ఎంజాయ్ చేద్దాం !

రీటా....రీటా (లోపలనుండి రీటా వస్తుంది)

అ : వారెవ్వా రీటా....ఈరోజు నీ అందాలు చూస్తుంటే నా శృంగార రసగంగ పొంగి పొర్లుతుంది చోక్రి

కోరస్ : కళ్ళు చెదిరే నీ అందంతో మా అందరికి కనువిందు చేయి నీ శృంగార వంపుసొంపులతో కవ్వించు కమాన్

చిత్రం : సాంగ్ : 10

సర్ప్రైజ్ దిల్బర్ దిల్బర్

(పాట తరువాత అందరు లోపలికి పోతారు)

[అది శ్రీహరి హాలుగది. శిరీషా సోఫాలో నీరసంగా కూర్చొని ఉంటుంది. బయటనుండి ప్రతాప్ రాజేష్ ప్రవేశం]

ప్ర : ఏమిటి అలా వున్నావు (ఆమె ప్రక్కనే కూర్చుంటూ)

శి : ఏంలేదు కొంచెం నీరసంగా వుంది

ప్ర : అలాగా (అంటూ ఆమె నుదుటమీద చేయివేసి)

శి : (కళ్ళు మూసుకుంటుంది)

ప్ర : జ్వరమేమీ లేదు భోజనం చేశావా ?

శి : నాకు తినాలని లేదు

ప్ర : నో....నో నీకోసం కాదు నాకోసం కొంచెమైన తినాలి

శి : మరీ అంతగా చేస్తారేమిటి....ఏదో పేషంటా అన్నట్లు (విసుక్కుంటూ)

ప్ర : బైదిబై శిరీషా ఈతను నా ఫ్రెండ్ రాజేష్

శి : నమస్కారమండి

రా : నమస్కారమండి

ప్ర : వర్ యీ రాజేష్ ఈమె నాక్కాబోయే శ్రీమతి....డాక్టర్ శిరీషా

రా : హార్టీ కంగ్రాచ్యులేషన్

ప్ర : థాంక్ యురా....శిరీషకు ఈ ఊళ్ళో మంచి ఫ్రెండ్స్ దొరికారు కాస్త రెస్టు దొరికినట్లేగా

రా : అదేమిటి....ఫ్రెండ్స్ లేరా

ప్ర : ఉన్నారు ..,వాళ్ళతో కలిస్తే స్నేహం పెరుగుతుంది....కానీ

ఆవిడా అందర్ని హాల్లో దగ్గరనే ఆపేస్తుంది ఇక వాళ్ళ పోరు తప్పినట్లేరా

శి : అక్కడకి మిమ్మల్ని విసిగించినట్లు

ప్ర : ముందు నిన్ను అవుడోర్ తిప్పాలిగా

శి ; అంతమాత్రానికేనా !

రా : అది తక్కువపని కాదురా

ప్ర : పేషంట్‌తో సతమతమయి వస్తావు నాతో వస్తే కాస్త రిలాక్స్ కదా !

శి : ఏమిటి రిలాక్స్ పేషంట్స్ ప్రాణాలు పోతున్నా నేను మాత్రము నీకు తోడుగా తిరగాలి

ప్ర : ఇదొకటా నాపై నేరం

శి : సమయానికి నేనుంటే అలా జరగదు

ప్ర : అయినా ఈ డాక్టర్ వృత్తి వేస్టు

రా : అంటే నీ ఉద్దేశ్యం ఏమిటిరా అయినా ఎంత డాక్టర్ అయితే ఇల్లు భర్త పిల్లలు ఉండరా

ప్ర : అదికాదురా నా ఉద్దేశ్యం

రా ; ఒరే పూల్ మన డిపార్టుమెంట్‌లో ఏ కేసుమీద ఎప్పుడు బయటికి పోతామో మనకే తెలియదు. భార్యాపిల్లలుకూడా తెలియని వృత్తిరా మనది బయటికిపోతే ప్రాణాలతో వస్తామో రామో గ్యారంటీ లేదు అలాంటిది మన వృత్తి ? శిరీషా కావాలా వద్దా !

ప్ర : ఎవడ్రా నువ్వు నాప్రాణం శిరీషా ఎన్ని జన్మలెత్తినా నాకు భార్యగా పుట్టాలి

శి : సర్లేండి (అంటూ అందరూ నవ్వుకుంటారు)

రా : ప్రతాప్ నేను మళ్ళీ కలుస్తాను

శి : ఉండండి బ్రదర్ టిఫిన్ చేసి వెళ్ళండి

రా : మరోసారి వస్తానమ్మా బై ప్రతాప్ (వెళ్ళిపోయాడు)

శి : ప్రతాప్

ప్ర : ఏమిటి శిరీ

శి : (నెమ్మదిగా) నాకు మాత్రము నీ కౌగిలి శాశ్వతం అయితే బాగుండుననిపిస్తుంది

ప్ర : నిజంగానా....

శి : అవును (దగ్గరకుపోయి నుదుటన ముద్దు పెట్టుకుంటుంది) ఇది శాశ్వతం కావాలని నాకోరిక తీరుస్తావా

ప్ర : తప్పకుండా ఏమిటి అది

శి : నాకు కావాలనుకున్న జీవితం ఇదే (అంటూ కౌగిలించుకుంటుంది)

ప్ర : అందుకే శిరీషా ...ప్రతిరోజు మనం ఇలాగే కౌగిలింతలతో ముద్దు ముచ్చట్లు చెప్పుకుందాము

శి : అయ్యబాబోయ్....ఆమాత్రం లైసెన్స్ యిస్తే అబ్బాయిగారు తెల్లవారుఝాముకల్లా నన్ను తల్లిని చెయ్యరు

ప్ర : పెళ్ళి అయ్యేంతవరకు బుద్ధిగా కూర్చోవటానికి నేను పసిపిల్లవాడ్ని కాదు డియర్ అనుకున్నది క్షణాలలో సాధించే ఈ చిలిపి ప్రతాప్ (అంటూ ముద్దు పెట్టుకుంటాడు)

శి : ఛీ....నిజంగా నువ్వు చిలిపివాడివే

ప్ర : శిరీషా సిరులొలికించే నీ చిరునవ్వులే నన్ను చిలిపివాడిని చేసింది

శి : నా మనసు నా తనువు అంతా నీదే ప్రతాప్ (అంటూ కౌగిలించుకుంటుంది)

చిత్రం : పాట : 1

జయం మనదేరా

(పాట తరువాత రీటాను కాద్ర భుజాన వేసుకొని లోపలికి పోతారు)

అది సూర్యభవనం మొదటి రంగంలా వుంటుంది సూర్య సోఫాలో కూర్చొని వుంటాడు స్వప్న మెట్లు దిగుతు)

స్వప్న : డాడీ

సూర్య : ఏమిటి స్వప్న

స్వ : వారు వచ్చారా....

సూ : ఎవరమ్మ వారు....

స్వ : అదే డాడీ మీతో చెప్పానే అయనా!

సూ : ఓ....అతనా రాలేదు బేబి?

(బయట నుండి రాణా ప్రవేశం)

రాణా : హాయ్ స్వప్న?

స్వ : రాణా ఈయనే మానాన్నగారు? డాడీ నేను. చెప్పానే అతనే ఇతను?

రా : నమస్కారమండీ

సూర్య : అలా కూర్చోబాబు

స్వ : మీరు మాట్లాడుతు వుండండి. నేను కాఫి తీసుకవస్తా?
(లోపలికి వెళ్ళుంది)

సూ : మాఇంటి కుక్కకు వేసే బిస్కెట్స్ ఖరీదు చేయలేవి నిన్ను. నా అల్లుడుగా స్వీకరించ లేను.

రా : నన్ను భర్త స్వీకరించింది నీకుమాత్రె మామయ్య

సూ : ఎవడు నీకు మామయ్య ఒక బజారు రౌడీవి

రా : నీకు అల్లుడ్ని నాకూతురికి మొగుడ్ని

సూ : నీతో మాటలేంటి నీకు మా అమ్మాయికి పెళ్ళి జరుగదు

రా : నేను బ్రతికివున్నంత వరకు స్వప్నని మరొకడికి దక్కనివ్వను

సూ : మిష్టర్. నీలాంటి పనికిమాలినవాడ్ని ఏదో చనువుగా చూసి నంత మాత్రాన ప్రేమనుకోవటం వెర్రితనం.

రా : మిష్టర్ సూర్య ప్రేమంటే వంటిమీద వస్త్రములాంటిదు కాదు. పవిత్రమైన ప్రేమను పనికిరాని మాటలతో దాన్ని అపవిత్రం చేయకండి. ప్రేమత్యాగాన్ని కోరుకుంటుంది. అవసరమైతే ప్రాణాలు కూడా వదులుకుంటుంది.

సూ : అయితే నీ ప్రేమ విలువ ఎంత చెప్పు

రా : అంటే.... ప్రేమను కొంటావా

సూ : అఫ్‌కోర్స్ కొంటాను. నా కూతుర్ని విడి వెళ్ళటానికి ఎంత 10, 20, 50 ఎంత కావాలి?

రా : ఈ రాణా కిరాయి రౌడీయో.... కానీ .... కిరాయికి అమ్ముడు పోవటానికి వెర్రివాడిని కాదు. నీలాంటి డబ్బున్న ధనికులను మట్టికరిపించటానికి అవతరించిన రౌడీసింహాన్ని. ప్రజలను వెన్నుతట్టి విప్లవంవైపు మరల్చటానికి నడుంకట్టిన నీ ముద్దుల రౌడీఅల్లుడు?

సూ : సింహానివో లేక టైగర్‌వో నాకు అనవసరం కోటిరూపాయలు ఇస్తా ఎక్కడికైనా పోయి బ్రతుకు మళ్ళీ చుట్టుపక్కలకు రాకు

రా : పచ్చనోట్లతో ప్రేమను కొనాలని చూడకు. నా అగ్నిజ్వాలాకు బలై పోతావు

సూ : నోర్మూయ్. నీ రౌడీయిజం నాదగ్గర కాదురా. రౌడీల దగ్గర చూపించు. నిన్ను రౌడీనాయకుడ్ని చేస్తారు.

రా : మిష్టరు సూర్య... (లోపలనుండి కాఫి తీసుకొని వస్తుంది. అది గమనించి మౌనంగా వుంటాను. రాణా)

స్వప్న : డాడీ కాఫీ తీసుకోండి (అంటు చెరో కప్పు ఇచ్చింది. రాణా తాగిన కప్పు విసిరి పారేస్తాడు)

స్వ : (కోపంగా) ఏమిటి మీరు చేసిన పని?

సూ : ఛీ ఈ రౌడి తాగినకప్పు మన ఇంట్లో ఉండటానికి వీల్లేదు ఏవస్తువైనా సరే ఛీ?

రాణా : (వెంటనే స్వప్నని లాగి గట్టిగ ముద్దుపెట్టుకుంటాడు) మిష్టర్ సూర్య ఇప్పుడు పడవేయండి, నీకూతురుని కమాన్ ఐసే?

సూ : మిష్టర్ రాణా. నా ఎదురుగా నా కన్న కూతురునే ముద్దుపెట్టుకుంటావు ఔడేర్ యు

రా : ముద్దేంకర్మ ఇంకా ఎక్కువగా మాట్లాడితే శోభనం వరకు పోతాను. మిష్టర్ సూర్య....ప్రేమను డబ్బుతో కొనాలనిచూస్తే ఆ ప్రేమాగ్నిజ్వాలలో మాడిమసైపోతావు మైండిట్

సూ : నాలోని మంచితనాన్ని చూశావు రాణా. ఇప్పుడు వరకు నా అసలు విశ్వరూపాన్ని చూడాలని వస్తుంది

రా ; నేను కన్ను తెరిస్తే లోకమంత పచ్చగా నా కళ్ళు వైర్లు కమ్మి కన్పిస్తోంది. స్వప్నకి ఏదైనా తలపెట్టినట్లు వుంటే విన్ను అనంతవాయులో కలిపేస్తా?

సూ : రాణా

రా : అ....అహ రౌడిరాణా... చూడు అమ్మాయికి మొగుడ్ని మామకి యముడ్ని అనిపిస్తా వస్తా
(అంటు బయటికి పోతాడు)

సూ : వాడికి నీకు పెళ్ళిజరుగదు.. వాడి నీడను నువ్వు తొక్కటానికి వీల్లేదు

స్వ : రాణా లేనిదే నేను బ్రతకలేను

సూ : చూడు స్వప్న....కో ...అంటే కోటిమంది క్యూలో నిలబడ

తారు. నిన్ను రంగురంగుల మేడలమధ్య నిన్ను చూసు
కుంటారు.

స్వ : ఆరంగు రంగుల మేడలు నారాణా హృదయంలో గూడు
కట్టుకున్నాయి. అవిచాలు నాకు.

సూ : స్వప్న దారినపోయే ప్రతిమగాడు కావాలంటే మన పరువుప్రతిష్ఠ
ఏమికావాలి.

స్వ : నీపరువు ప్రతిష్ఠ నాకు అక్కరలేదు నేను కోరుకునేది నాకు
దక్కాలి అంతే.

సూ : నాకుపరువు ముఖ్యం వేది?

స్వ : నీ ప్రిస్టేజికోసం నన్ను బలితీసుకుంటారా?

సూ : చూడు స్వప్న.... నేను ఎందుకు చెప్పాతున్నావో అర్థంచేసుకో

స్వ : నో డాడి నాకు రాణాకావాలి

సూ : వేది....నన్ను కర్కోటకడ్ని చేయకు

స్వ : అంటే....నన్ను బలితీసుకుంటావా

సూ : చూడమ్మ నన్ను విసిగించగ లోపలికి వెళ్ళి రెస్టతీసుకో. రేపు
పెళ్ళివారు వస్తున్నారు

స్వ : నాకంఠంలో ప్రాణముండగా జరగనివని?

సూ : ఎలా జరగదో నేను చూస్తా. వాడితల నరికి నీచేతిలో పెడ
తాను అప్పుడు జరుగుతుంది నీపెళ్ళి

స్వ : అదే జరిగితే నాశవానికి చెయ్యి పెళ్ళి

సూ : నోర్మూయ్ (అంటూ కొట్టి)

స్వ : (చెంప పట్టుకొని) డా....డీ నీవెంత కఠినాత్ముడివి (అంటూ
ఏడ్చుకుంటు లోపలికి వెళుతుంది)

(అది బజారు రాణా టీస్టాల్ దగ్గర టీ తాగుతు వుంటాడు
సర్దార్ నాగన్న పాత్ర ప్రవేశం)

నాగన్న : మిష్టర్ రాజా

రా : ఎవడ్రా నువ్వు... నన్నే పేరుపెట్టి పిలుస్తావు. నీకు ఎంత ధైర్యంరా (తల తిప్పి)

సర్దా : కూల్‌డౌన్ రాజా....కూల్‌డౌన్

రా : ఇతతకు ఎవరు కావాలి?

నా : నువ్వు కావాలి భే?

రా : తలకాయలు పుచ్చకాయలా లేచిపోతాయిరా

స : మిష్టర్ రాజా.... ఏ ఉద్దేశ్యముతో మాసీధిలో మామూలు వసూలు చేస్తున్నావు. భగవాన్ పేరుతో జనాన్ని బెదిరించి డబ్బు లాగుతున్నావు

రా : ఓహో ...హ....హ....(వెకిలి నవ్వు) అభగవాన్‌గాడి రౌడి షీటర్ల

నా : రేపు సూర్యోదయం చూడలేవురా రాణా

రా : పౌరుషం ప్రతీకారాలకు మారుపేరురా నాది? మీ అందర్ని ఒకదెబ్బకే ఉండాయించగలను అదితెలుసుకోరా గూండ్లే?

సర్దా : అసలు నిన్ను చావు పల్లకి ఎక్కించాటానికిరా గూండ్లే?

రా : మీముగ్గుర్ని నాకంటి చూపుతో చంపుతానురా? వచ్చిన దారినే వెనక్కువెళ్ళండి. ప్రాణాలతో బ్రతికిపోతారు?

సర్దా : నీబెదిరింపులకు భయపడి పారిపోవటానికి మేము పసిపిల్లలం కాదురా ఈయావత్ భారతదేశాన్ని పుట్‌బాల్ ఆట ఆడిస్తున్న దిగ్రేట్ మాఫియా డాన్ కోబ్రాస్‌గ్యాంగ్ సుప్రిం కమాండర్. సర్దార్.

కోద్ర : కోబ్రా అనుచరులకు విజయమేగాని అపజయం తెలియదు.

నా : నువ్వు తలపడేది మాతోకాదు మాబాస్ కోబ్రాసతో?

రా : ఎవడైనా ఒక్కటేరా ఫ్‌వకూఫ్

వ : మిష్టర్ రాజా మాదారికి అడ్డుతప్పుకో లేకుంటే నీప్రాణం
గాలిలో కలిసిపోతుంది

రా : మాటలతో కాదురా దమ్ముంటే నా శవాన్ని తీసుకపోండి?

వ : అష్టాల్ కుర్రకుంకవి నువ్వెంత

రా : మిష్టర్ సర్దార్ నీచావు చూడటానికి ఎవరైనా కావాలిరా

సర్దా : నాగన్న

నాగ : అన్న

వ : మీరు వెళ్ళి వీడినరాజు పీక. వీడినితీసక వస్తున్నాడు అని
చెప్పండి

చంద్ర : అలాగేనా? (ఇద్దరు పోతారు)

వ : పిల్ల కాకి నేను తలచుకుంటే అయముడుకంటే ముందు పంపి
సాను స్వర్గానికి

రా : ఒరేయ్ సర్దార్....ఇరవై సంవత్సరాలు క్రింద ఒక కుటుంబం
మీద విరుచుకుపడి .... ఆ పవిత్రమూర్తిని అతిదారుణంగా
మానభంగంచేసి చంపారు గుర్తుందా

వ : అంటే... నువ్వు....

రా : అర్ధంకాలేదా ... మీగుండెల్లో నిద్రపోతున్న ఒక సిన్సియర్
పవర్‌ఫుల్ స్పెషల్ ఆఫీసర్ అగ్నిహోత్ర కొడుకుని గుర్తు
రాలా?

సర్దా : నువ్వు....హా....హా....ఇంకా బ్రతికే వున్నావా .... నీతండ్రి
ఏమిచేయలేక ప్రాణాలు వదిలాడు నువ్వెంత?

రా : రేయ్ సర్దార్.... ఉగ్రనరసింహమూర్తినై నిన్ను కబళించి నీ
రక్తం తాగుతానురా

వ : నిన్ను మీవాన్ని దగ్గరకు పంపిస్తాను

రా : మాదాదీని చంపినా నిన్ను నీగుండెను చీల్చి అ రక్తంతో చని

పోయిన మానాన్నగార్ని రక్తతిలకం దిద్దుతాను

స : మాటలతో కాలయాపన చేయటం వీరుల లక్షణం కాదురా

రా : ఖబర్దార్ రా ...(అంటూ ఇద్దరిమధ్య భీకరపోరాటం జరిగింది చివరికి సర్దార్ రక్తసిక్తమై పోతాడు రాణా టెలిఫోన్ బూత్ దగ్గరకుపోయి ఫోన్ చేస్తాడు) హల్లో పోలీస్ స్టేషన్ మీకు కావలసిన సమాచారం గాంధినగర్ సెంటర్‌లో దొరికింది (అంటు ఫోన్ పెట్టేస్తాడు)

(ప్రతాప్ రాజేష్ అప్పి సుబ్బి గాంధిసెంటర్‌కి వచ్చి దాడిని చూస్తారు. సర్దార్ కొనవూపిరితో రక్త సిక్తమై వుంటాడు. తల బాగా దెబ్బతిని వుంటుంది. వెంటనే హాస్పటల్‌కి తరలి వస్తారు సర్దార్‌ను ఒకబెంచిపై పరుండబెట్టి డాక్టర్ కోసం వెళ్ళి శిరిసాను తీసుకొని వస్తాడు ప్రతాప్)

ప్రతాప్ : డాక్టర్ శిరీషా హరియప్ (అంటూ కంకరువేసాతిండు) టెస్ట్ దిస్ పేషెంటు కమాన్. నీఫారిన్ శిక్షణ నీఅనుభవం అన్నిటిని ఉపయోగించి ఈ పేషెంట్‌ని బ్రతికించు. ఇతను బ్రతకటం చాల ముఖ్యం ఎట్టి పరిస్థితుల్లోను చావటానికి వీల్లేదు. ఏంచేస్తావో నీయిష్టం .. (శిరిషా) మెడలోని స్టెత స్కోప్‌తో పేషెంట్ పరీక్షిస్తుంది. తల బాగా పగిలిపోయి వుంటుంది)

శిరిషా : తలబాగా పగిలిపోయింది. ఎలా బ్రతికించాలో అర్థం కావ టంలేదు నాకు.

రా : నో.... (గట్టిగ) అలా జరగటానికి వీల్లేదు బ్రతకాలి)

శి : చాలా నీరసంగా కొట్టుకుంటుంది గుండె అంతరక్తం పోయినా ఎలా ఉన్నాడో నాకే ఆశ్చర్యంగా ఉంది.

రా : అగుండెకాకపోతే మరోగుండె అతికించు పేషెంటు బ్రతకాలి!

శే : (ఆశ్చర్యంగా) మరో గుండెనా....

రా : యస్ శిరీషా మరో గుండె అతికించు

శే : దీనికి ఎన్నో తతంగాలు ఉన్నాయి బ్రదర్. ముందు పేషెంట్ బాడి చెకప్ చేయాలి. రక్తం అవసరం. బాడీసర్వాలు కండ రాలు అన్నీ ఒకేమాదిరిగా ఉండాలి. ఏమాత్రము తేడా వచ్చిందా ప్రాణంపోతుంది. పైగా పేషెంటు తాలూకువారు లేరు. డాక్టర్ టీము కావాలి.

ప్ర : (కోపంగా చూస్తూ) నేను చెప్తుతుంటే....అవన్నీ నేను చూస కుంటాను. నీకు గుండెకావాలి అన్ని సిద్ధంచేసి వుంచాము. కమాన్ ఆపరేషన్ స్టార్ట్ చేయి డాక్టర్స్ వస్తారు

శే : (కొద్దిగా సీరియస్‌గా) ప్రతాప్ అనవసరంగా మరో ప్రాణాన్ని తీస్తున్నావని... (నెమ్మదిగా) పేషెంటు పేరు

రా : సర్దార్... బ్లాక్ కోబ్రా గ్యాంగ్‌కు చెందినవాడు

ప్ర : వాళ్ళ ఫ్యూచర్ వాళ్ళప్లాన్‌లుఅన్ని వీడిద్వారా తెలుసుకోవాలి అదికాక... మానాన్నగారి చావుకి కారణంకూడా వీడే

శే : ప్రతాప్ ఒకవిషయం చెప్తుతాను వింటావా

ప్ర : ఈపేషెంట్‌ని బ్రతికించే ఏవిషయమైన వింటాను. త్వరగా చెప్పు... చెప్పు... (తొందరపెడతాడు)

శే : మీాకు కావలసింది సమాచారము. ఇతని మెదలో వుంటుంది

రా : ఎగ్జాక్ట్‌లీ. కరెక్టు

శే : సర్దార్‌కూడా జ్ఞాపకాలు తనమెదలో దాసుకున్నాడన్నది నిస్సం దేహంగా చెప్పవచ్చు. అతడిమెదడు డిసెక్ట్ చేసి ఆర్.ఎన్.ఎ నుతీసి ఆరోగ్యంగాఉన్న మనిషి మెదడులోకి ఎక్కిస్తే ఆ మనిషిద్వారా అందులోని దాగిన రహస్యాలు బయటకు రప్పించవచ్చు.

(ఒక్కసారి శిరీషాను ఎత్తుకొని గిరగిర తిప్పి దించుతాడు)

ప్ర : శిరీషా....స్టాప్ యువర్ ఆపరేషన్ కమాన్ శిరీ

శి : ప్రతాప్ ఈ రకమైన ఆపరేషనువల్ల ఖచ్చితమైన ఫలితాలు వస్తాయని మాత్రం చెప్పలేను

ప్ర : అదేంలేదు నీమీద నాకు నమ్మకముంది ప్రొఫెడ్

శి : దీనికి సిద్ధంగా ఎవరు ఉన్నారు

రా : నేను సిద్ధంగా వున్నాను

ప్ర : రాజేష్

రా : అవునురా ప్రతాప్ ఆ గ్యాంగ్‌ను అంతమొందించటానికి ఇంత కంటే నాకు మార్గం దొరకలేదు

ప్ర : నా స్నేహితుడవైనందుకు నాకు ఎంతో సంతోషంగావుంది. (అంటూ ఇద్దరూ కౌగిలించుకుంటారు శిరీషా రాజేష్‌ని ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకొనిపోయింది అటూ ఇటూ తిరుగుతూ వుంటాడు ప్రతాప్ ఒకగంట తరువాత శిరీషా బయటికి వస్తుంది)
శిరీ....శిరీ సక్సెస్ అయిందా

శి : గ్రాండ్ సక్సెస్ అయ్యింది

ప్ర : యూ—హా—(అంటూ అమాంతంగా కౌగిలించుకుంటాడు)

శి : ప్రతాప్ ఏవరైన వస్తారు

ప్ర : వస్తే రానీ

శి : ఇది ఇల్లుకాదు హాస్పటల్

ప్ర : అయితే ఏంటంటా

శి : అంటే—ఏమిటి నీ ఉద్దేశము

ప్ర : ఏముంది ఈ అందాలబొమ్మని ఒక్కసారి నా కౌగిలి అనే బం

దంతో బిగించాలనే వుంది

శ : ఈ చిలిపితనం వదిలేయవా

ప్ర : మనిషిదగ్గర కొద్దిగైనా చిలిపితనం ఉండకపోతేఎలా అంటూ మళ్ళీ కౌగిలించుకుంటాడు)

శ : అబ్బా....వదులు ఎవరైనా వస్తారు

ప్ర : అయితే తలుపు వేస్తాను అప్పుడు ఎవరూ రారు (కౌగిలించుకొని ముద్దులతో ముంచుతాడు)

శ : ప్రతాప్ ఏమిటి మరీ చిన్నపిల్లాడిలా(కౌగిలిలో వుండి) వదులు

ప్ర : ఏంటి అల్లరి చేస్తున్నావ

శ : [దూరంగా జరిగి] ఛీ—చిలిపి—ఇది హాస్పటల్ తెలుసా

ప్ర : తెలియదులే సినిమా థియాటర్ అనుకున్నాను

చిత్రం :

పాట : 14

అన్నయ్య

ఆటకావాలి పాటకావాలి

[అది భగవాన్‌దాస్ మందిరము ఇద్దరు మందుకొడుతూ వుంటారు అబ్దుల్, భగవాన్]

భగ : ఖాన్ మనం బంగారం అతి సులువైన మార్గంలో డబ్బులు నగలు బంగారం దొంగిలించాము. ఈ దేశం వదిలిపోవాలని నాకోరిక.

అ : దాస్ మనము చేసిన పనులు దేశానికేకాదు అన్ని జాతులైన మానవకోటికి చెప్పరాని అన్యాయాలు, అక్రమాలు చేసిన సంగతి తెలుసు మనం చేసిన తప్పులు మరిచిపోయి మనిషిగా బ్రతకాలని నాకోరిక

భగ : అంటే మనం మనుషులు కాదన్నమాట

అ : నా ఉద్దేశ్యము అదికాదు నేనుమాత్రం అపని చెయ్యలేను

భగ : ఏమి చేయాలని నీ ఉద్దేశ్యము

దొంగిలించిన డబ్బుతో ఆనందంగా కాలక్షేపం చేద్దామని

అ :

భగ : నీవు పొరపాటుపడుతున్నావు ఖాన్ జీవితంలో డబ్బులేనిదే బ్రతకలేము ధనం జాగ్రత్త అన్నారు పెద్దలు కొంచెం ఆలోచించుకో

(బయటనుండి నాగన్న, నాగు ప్రవేశం)

నాగ : బాస్....బాస్ అవతల ఘోరం జరిగిపోయింది

భగ : ఏమైంది భే

అ : కౌన్‌రే కూత్తే

నాగ : ఆ రాణాగాడు మన సర్దార్‌ని మట్టికరిపించి పోలీసులకు ఇన్‌పర్‌మేషన్ ఇచ్చాడు బాస్

భగ : ఓ మైగాడ్ ఈ విషయం కొబ్రాన్‌కి తెలిస్తే మనందరిని తూట్లు తూట్లు కాల్చి పారేస్తాడు

అ : ఎంతకాలం దాస్ దోపిడీలు, దొంగతనాలు చెయ్యాలి జీవితాంతం ఈ వృత్తిలోవుంటే సర్దార్‌కి పట్టిగతి మనకి పడుతుంది.

భగ : ఈ మాట నాతో అన్నావుకాబట్టి సరిపోయింది కోబ్రా క్రూర మృగాలకన్న భయంకరమైనవాడు ఖాన్

అ : ఈ లోకంలో ఎంతోమంది నీతిగా నిజాయితీగా జీవిస్తున్నారు మనం ఎందుకు జీవించకూడదు

భగ : ఆ స్టేజీ దాటిపోయింది ఈ గ్యాంగ్‌నుండి తప్పుకునే మార్గమే లేదు అబ్దుల్

అ : ఉంది....మన నేరాలు ఒప్పుకొని ప్రభుత్వానికి లొంగిపోవాలి చట్టం విధించిన శిక్ష అనుభవించిన తరువాత మనకి మోక్షం

భగ : మనం ప్రజల దృష్టిలో నేరస్తులం బయట ప్రపంచాన్ని చూడలేము తిరగలేము కూడ

వాగు : బాస్ మనగురించి పోలీసులకు తెలిసిపోయింది

అ : మనమీద పోలీస్‌పోర్స్ నిగావేసి వుంది భగవాన్

భగ : కాకులుదూరని కారడవులకు చీమలుదూరని చిట్టడవుల్లోకి పోదాం

అ : కారడవులలో కాకులు దూరవేమో కానీ ఖాకీలు మాత్రము దూరతారు. నేరస్తుడు చిట్టడవుల్లో వున్నాడన్నా గట్టిగాన్న బయలుదేరి వస్తారు

భగ : అబ్దుల్ బాధలు మరచిపోవటానికి మందు తాగడం మంచిది కమాన్

అ : నాకు అర్జంటు పనివుంది మళ్ళీ కలుస్తా వస్తా
(అంటూ బయటికి పోతాడు)

భగ : ఒరే వాకు మీరుకూడ వెళ్ళి మన గుడారంలో ఉన్న సరుకు జాగ్రత్తగా తరలించండి
అలాగే బాస్
(అంటూ బయటికి పోతారు)

లైట్స్ అఫ్

అ : అహా... దివినుంచి భువికి దిగివచ్చిన దేవకన్యలా వుంది మేరి ఛుల్ ఛుల్ నెమలి నడుముతో వంపుసొంపులలో పిట పిట లాడుతున్నావు

స్వ : వాట్ నాన్సెన్స్ యువర్ టాకింగ్ ఎవరు నువ్వు

అ : వాగుడుకాదు పాప నీ అందచందాలు వర్ణించటం నాకే వల్ల కాదు....

స్వ : ఏయ్ మిష్టర్ ఎవరితో మాట్లాడుతున్నావో తెలిసే మాట్లాడు తున్నావా

అ : నా పొందుకోసం వచ్చి నన్నే బెదిరిస్తున్నావు

స్వ : నోర్మూయ్ గెటౌట్ ఐసే

అ : భయపడకే సుందరాంగీ నీలాంటి చక్కని చుక్కని నాకి కంటపడితే నాకి నేను మైమరచిపోతాను

స్వ : జైలు ఊచలు పెట్టిస్తా

అ : జైల్లో ఖైదీలా నిన్ను బంధించి నాకి కోరిక తీర్చుకుంటాను అప్పుడు పెట్టించు జైల్లో బుల్ బుల్

స్వ : విపరీతమైన కోరికలు వినాశకాలానికి దారితీస్తుంది

అ : అరే బుల్ బుల్ నాకి చేతులలో ఎంతోమంది లడికీలను నాసొంతం చేసుకున్నాను కమాన్ ఐసే

స్వ : నా ఒంటిమీద చేయి వేస్తే ఫలితం అతిదారుణంగా వుంటుంది

అ : నాకీ నుంచి తప్పించుకోవటం నీకి తరంకాదు (అంటూ గట్టిగా కౌగిలించుకుంటాడు అబ్దుల్ గట్టిగా)

స్వ : హెల్ప్.... హెల్ప్ ...ప్లీజ్ హెల్ప్ (అని అరుస్తుంది అబ్దుల్ కిలర్‌లో పైకి లేవుతాడు స్వప్నను గట్టిగా బంధిస్తాడు) (రాజేష్ బయటనుండి ప్రవేశం)

అ : నాకి ఒంటిమీద చేయి వేయటానికి నీకి ఎంత ధైర్యం

రా : ఇక్కడనుండి వెళ్ళకపోతే నీబాడీతో కబడి ఆడతాను

అ : అభే కూతే సువ్వారీకి బచ్చె అభే బోలో కౌన్‌హై తుం

రా : అరే నీబాటుకి బాబునురా బేవాకూఫ్ (అంటూ పొట్టలో గుద్దు తాడు)

అ : అరె సైతానికే బచ్చా నీకి అంతు తేలుస్తాను (అంటూ ఇద్దరిమధ్య భీకరపోరాటం జరిగింది)

అ : అరే సువ్వార్ నీకి అంతు చూస్తా

రా : ఏడ్చావు పోరా (అబ్దుల్ కోపంగా పోతాడు)

స్వ : సమయానికివచ్చి నా ప్రాణాన్ని కాపాడినందుకు థ్యాంక్స్

రా : మానవత్వం ఉన్న ప్రతివారు తప్పక రక్షిస్తారు

స్వ : ఎలా అభినందించాలో అర్థంకావటంలేదు

రా : అది సరే అతను ఎవరు ?

స్వ : నాకు తెలియదు

రా : ఒకవేళ మీ డాడీకి అతనికి సంబంధం ఉన్నదా

స్వ : తెలియదు రాజేష్

రా : స్వప్నా ఒకమాట

స్వ : నిర్భయంగా చెప్పండి

రా : నా మనసులో మాట చెప్పిన తరువాత మరోవిధంగా అను కోరుకదా

స్వ : అలాగే చెప్పండి

రా : ఐ లవ్‌యూ స్వప్న

స్వ : వాట్

రా : ఐ లవ్ యూ వెరీ మచ్

స్వ : సారీ రాజేష్

రా : స్వప్నా

స్వ : ఐయామ్ వెరీ సారీ నామనసు ఒకరికి అంకితం అయింది

రా : స్వప్న నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నీప్రేమ కోసం నా ప్రాణమైనా ఇస్తాను

స్వ : రాజేష్....

చిత్రం : పెద్దన్నయ్య

పాట : 15 చెక్కిరాళ్ళ ముక్క

స్వ : రాజేష్ .... నేను నిన్ను ప్రేమించలేను ప్రేమించటం నావల్ల కాదు....!

రా : ఎందుకని

స్వ : నిన్ను ప్రేమించే అధికారం నాకులేదు. నిన్ను ప్రేమించి అతనికి ద్రోహం చేయలేను

రా : నిన్ను చూచిన మరుక్షణమే మనసు నీకు యిచ్చినాను నీవు లేకుండా నేను జీవించలేను స్వప్న

స్వ : వన్ సైడ్ లవ్ ఎప్పుడైనా ప్రమాదం రాజేష్ ప్లీజ్ నన్ను అర్ధం చేసుకో

రా : నువ్వున్న పరిస్థితిలో ప్రేమకు పెండ్లికి నీ మనసులో స్థానంలేదు అంటావు

స్వ : యస్ రాజేష్ నాకు పెండ్లి అయిపోయింది నాభర్త రౌడీరాణా

రా : ఐయామ్ వెరీ సారీ స్వప్న

స్వ : నీ మనసును కష్టపెట్టినందుకు క్షమించు

రా : ఇట్స్ ఆల్ రైట్ (అంటూ బయటికి పోతాడు స్వప్న లోప లికి పోయింది)

[అది అగ్నిహోత్ర హాలుగది ప్రతాప్ ఫైల్స్ తిరగేస్తు వుంటాడు బయటనుండి శిరీషా ప్రవేశం]

ప్ర : హాయ్ శిరి ఏంటి ఇలా వచ్చావు

శి : మా అన్నయ్య ప్రాణాలు కాపాడినందుకు థ్యాంక్స్

ప్ర : వట్టి థ్యాంక్స్

శి : ఏంకావాలి బాబు ఐ పి యస్ గారు ?

ప్ర : అంతదూరంనుండి వచ్చింది ఇందుకేనా మంచి విందు ఇస్తా వనుకుంటే ?

శి : మీకు విందు ఇస్తే నన్ను తల్లిని చేయరు

ప్ర : పిల్లా పాపలతో సంసారం హాయిగా సాగింది ?

శ : ఒంటరిగా దొరికితే వాడు ఏదో ఒకటి చేయాలన్నా దుర్బుద్ధి

ప్ర : నాది....దుర్బుద్ధా....అయితే నన్నే ఎందుకు ప్రేమించావు

శ : ఏదో స్మార్టుగా వున్నావని ప్రేమించాను

ప్ర : స్మార్టుగా వుంటే ప్రేమించేయటమేనా ! అయ్యో దేవుడా నన్ను ఒంటరివాడిని చేశావు

శ : చాల్లే బడాయి నేను వచ్చింది ఒక గుడ్ న్యూస్ చెప్పటానికి....

ప్ర : గుడ్ న్యూస్ నాకు తెలియనిది

శ : నీకు తెలియనిది నేనొక ఫార్ములా కనిపెట్టాను

ప్ర : రియల్లీ ఫార్ములా కనిపెట్టావా ?

శ : రియల్లీ మానవుడన్నవాడికి రోగంరానిది ప్రతాప్

ప్ర : ఏయ్ శరీ నువ్వు గొప్ప సైంటిస్టువి అవుతావని ఊహించలేదు శరీషా

శ : కానీ....నాకు భయంగా వుంది

ప్ర : ఎందుకు భయం

శ : మా అన్నయ్యను హత్య చేయటానికి పూనుకొన్న కొబ్బా రేపు ఈ ఫార్ములాకోసం నన్ను ఎందుకు చంపాడు

ప్ర నేనున్నంతవరకు నీకు ఎలాంటి భయంలేదు

శ : అదే జరిగితే

ప్ర : వాట్ మైడియర్ శరీ—ఏంటి భయం ఈనాటినుండి ఆర్డనరీ స్త్రీవి కాదు స్పెషల్ ఆఫీసర్ ప్రతాప్ జీవితంలోకి గర్వంగా అడుగు పెట్టబోతున్నావు ?

శ : అలా అని మరీ భయస్తురాలుని చేస్తున్నావు ?

ప్ర : నీలాంటి ప్రతిమహిళ ఒక ఝాన్సీరాణి కావాలి. రాణిరుద్రమ్మ దేవి పౌరుషాన్ని గుర్తుకు తెచ్చుకో స్వాతంత్ర్య సమరయోధు రాలు సరోజినినాయుడు. వీళ్ళందరు దేశంకోసం ప్రాణాలు అర్పించారు.

శి : నేను మామూలు ఆడదాన్ని ప్రతాప్

ప్ర : వాళ్ళంతరు ఆడవాళ్ళే శిరిషా

శి : నన్ను విడిచి వెళ్ళవుగా ప్రతాప్

ప్ర : సరే పదా (అంటు బయటికి నడుస్తారు)

మూడవ రంగం సమాప్తం

నాలుగవ రంగము

(అది గాంధిసెంటర్ రాణా కూల్‌డ్రింక్స్ తాగుతువుంటాడు. కోరమీసం మెడలో పులిగోరు బన్నీ వేసుకొని వుంటాడు. బాగ్‌రౌండ్‌సాంగ్ "కూనీరాగాలు" బంతిచామంతి ముద్దాడుకుంతే ప్రతాప్ ప్రవేశం)

ప్ర : మిస్టర్ రాణా యువర్ అండ్ అరెస్టు

రా : దారితప్పి వచ్చావా దారితెలిసి వచ్చావా? ఈ సరిహద్దుల్లో లేకుండ పోతావు?

ప్ర : తాటాకు చప్పుళ్ళకు కుందేలుపిల్లలా చెదిరేవాడు కాదు ఈ ప్రతాప్?

రా : నీ బెదిరింపులకు భయపడే వాడు రాడీనేకాదు. స్టేట్‌రౌడిని ఆఫీసర్ వచ్చినదారినే వెనక్కివెళ్ళు కాదంటే .... నీ చరిత్ర ముగిసిపోతుంది!

ప్ర : నిన్ను అరెస్టుచేసి ఏడు ఊసలు లెక్కపెట్టించటానికి వచ్చిన ఆంధ్ర పోలీసుని

రా : మీచట్టాలు న్యాయాలు ఏమి చెయ్యలేవు ఆఫీసర్. నాతో తల పడటమంటే సింహం నోట్లో తలతూర్చినట్లే

ప్ర : బెదిరిస్తున్నవా .... ఈ బెదిరింపులకు భయపడే వాడుకాదు ప్రతాప్. సింహాలునుపట్టి బొమ్మల్లో పెట్టేవాడ్ని

రా : మైడియర్ బ్రదర్....ఈరాణాన్ని ఎదిరించగలశక్తి మీప్రభుత్వానికి లేదురా. వీరరక్తం పంచుకుపట్టిన వీరున్నిరా నేను. అంత తేలికగా లొంగిపోను.

ప్ర : రాణా నీయిష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే చూసి ఊరుకోవటానికి ఈచట్టం గుడ్డిదికాదు. ఈప్రభుత్వం మగతనం లేనిదికాదు. ఇప్పుడే నిన్ను బేడీలతో బంధిస్తా?

రా : హ ...హ ...నన్ను బంధిస్తావా—నేను తలచుకుంటే నిన్ను చంపి మీడిపార్ట్మెంట్‌కు కానుక పంపించగలను

ప్ర : ఈప్రతాప్‌ని ఎదిరించి పారిపోవటం అంతతేలిక కాదురా? (అంటు పిస్టల్ తీసి గురిపెట్టుతాడు) డోంట్ మూవ్—కదిలావా నీశరీరం తూట్లుపడుతుంది.

రా : మైడియర్ పోలీస్ బ్రదర్ నీపిస్టల్‌లోని పవర్ ఎంత అకు ముక్క లాంటిది

ప్ర : ఛ... నా దృష్టిలో తండ్రి అయిన చీఫ్ మినిష్టర్ అయినా అన్యాయం చేసినవాడు ఖరికి అన్న అయినాసరే. నాదృష్టిలో ఒక్కటేరా

రా : అతితెలివి ప్రదర్శించావో....అడ్రస్ లేకుండ పోతావు.... ఈ రాణాకి దయదాక్షిణ్యాలు లేవు. నీకండలుతీసి అస్తిపంజర ముగాచేసి పోలీసుస్టేషను మెట్లమీద పడవేస్తానురా

ప్ర : దేశరక్షణ కోసం ప్రాణాలు పణంగా పెట్టిన వంశంరానాది. న్యాయాన్ని సమాధిచేసి అసత్యాన్ని ఆయుధంగా వాడుకుం టున్నా నిన్ను బంధించి జైలుగోడలమధ్య పడేస్తా ఖబర్దార్

రా : నువ్వు వచ్చింది నాఏరియాలోకి అని గుర్తుంచుకో

ప్ర : ఎలాంటి మృత్యుమందిరం అయిన పర్వాలేదు. అఖరికి న్యాయా నిదే గెలుపు.

రా : నాలుగు దిక్కలు కలసివచ్చిన న[illegible]టం సాధ్యంకాదు. మిష్టర్.

ప్ర : ఎంతోమంది ఖై[illegible]ంచి కటకటాల

వెనక్కి పంపినా ఉక్కుపిడుగులు ఇవ్వు. మర్యాదగా లొంగిపో లేదా రెక్కలు విరిసి తీసుకవెళ్తా

రా : ఒరేయ్....మర్యాదగా వెనక్కి చూడకుండా పారిపో లేదా

ప్ర : ఒరేయ్....రాణా. కాట్లుకుక్కలా రెచ్చిపోకు. నాచేతుల్లో నిక్షేమంగా చస్తావ్

రా : ఒరేయ్ ప్రతాప్. పొగరుగా మాట్లాడుతున్నావ్. శ్రీకృష్ణ జన్మస్థానం చూడాలని ఆరాటంగా ఉందా

ప్ర : ఎవరు ఎక్కడికి వెళతారో ఇప్పుడే తేలింది? (అంటు పిస్టల్ గురిపెట్టి కాల్చబోతాడు. రాణా దాన్ని తన్నుతాడు. దూరంగా పడింది. ఇద్దరిమధ్య పోరాటం సాగింది. ఇక్కడ మొదటి రంగంలోని ఫైట్ పెట్టాలి. ఆఫైట్స్‌లో ఇద్దరు అన్నతమ్ముడు కలుసుకుంటారు. బ్యాగ్రౌండ్ సాంగ్స్ బంతి చామంతి మాట్లాడుకుంటే కూనిరాగంలా వస్తున్నది. చిన్నతానవ జరిగిన ఘర్షణ గుర్తువచ్చి ఇద్దరు కలుసుకుంటారు.)

ప్ర : అన్నయ్య

రా : తమ్ముడు (అంటు కౌగిలించుకుంటారు)

ప్ర : అన్నయ్య ఈజన్మలో నిన్ను చూస్తానని అనుకోలేదు.

రా : భగవంతుడు చాలా గొప్పవాడు. విడిపోయినా మనిద్దర్ని ఒకటి చేశాడు.

స్వ : (స్వప్న ప్రవేశిస్తు) ఏంటి పోలీసులతో గొడవపడుతున్నావా?

రా : నేనా...

స్వ : కాదుతే. నేను?

రా : స్వప్న ఎవరో తెలుసా

స్వ : పోలీసు అధికారి

రా : నాతమ్ముడు ప్రతాప్

ప్ర : అవును వదినగారు నేను ఈరౌడీరాణానికి తమ్ముడిని నీకు ముద్దుల మరిదిని

రా : ఏంటి అలాచూస్తున్నావు

స్వ : అన్న ఒక పెద్దరౌడి తమ్ముడు పోలీసు అధికారి. ఈతమ్ముడికి మంచి అన్నయ్య వనిపించుకోవచ్చుగా

రా : ఇప్పుడు నేను లొంగిపోతే నాకు ఉరిశిక్ష వేస్తారు

ప్ర : నేను బయటికి తీసుకవస్తాను అన్నయ్యా

రా : ప్రతాప్.... నాన్నని అమ్మని చంపినవాళ్ళని చంపమని పగ ప్రతీకారం తీర్చుకోమని నారక్తం పరుగులు తీస్తుందిరా

ప్ర : పగప్రతీకారం నాకులేదా. నిన్ను మళ్ళీదూరం చేసుకోలేను.

రా : ప్రతాప్ ఉన్నతమైన స్థానంలో ఉండి పిరికిమాటలు మాట్లాడకు పగపట్టిన కొదమసింహంరా నీఅన్నయ్య. వాళ్ళ గుండెల్లో నిద్రపోతున్న బెబ్బులిరా నీఅన్నయ్య

స్వ : మీఇద్దరు కలసి ప్రతీకారం తీర్చుకోండి. దేశానికి మేలు చేయండి.

ప్ర : వాళ్ళగుండెల్లో నిద్రపోతున్న సింహస్వప్నంగా నిలిచిపోతాను

రా : ప్రతాప్ నన్ను బంధించినట్లు పేపర్‌కి వార్త పంపించు. శత్రువులకు మనమీద అనుమానం రాకూడదు.

ప్ర : అలాగే పదండిపోదాం. (అంటు అక్కడనుండి వెళ్ళిపోతారు) (అది శిరిష హాలుగది బయటనుండి ప్రవేశం శిరిషా సోఫాలో కూర్చొని ఆలోచిస్తూ ఉంటుంది)

ప్ర : ఏంటి ఆలోచిస్తున్నావు

శి : నీగురించే ఆలోచిస్తున్నాను

ప్ర : ఏమని భామ మణిగారు

శి : ఈ మహాసంగ్రామంలో ఎప్పుడు ఏంజరుగుతుందో అన్ని ఆలో

చేస్తున్నాను

ప్ర : నా గురించి బాధపడటం నీకుయిష్టంలేదు.

శ : శ్రీరాముడితో సీతకూడ వనవాసానికి వెళ్ళింది

ప్ర : ఆహా తనపరిబాధ అయితే వనవాసం. చెయ్యటానికి సిద్ధంగా వున్నావు

శ : వనవాసం చేస్తానని అనలేదుగా

ప్ర : వాడు ఏదో జరిగింది అనేగా నీభయం. నేను ఎలింమెంట్రి స్కూల్ పిల్లవాడిని కాదుశశి. పోలిసు అధికారిని

శ : అందుకే అంటున్నాను. నీప్రయత్నం మానుకో ప్రతాప్

ప్ర : దేశద్రోహాలనుపట్టి ప్రభుత్వానికి అప్పగించనిది నిద్రపోను

శ : గతంలో ఒకపోలీసు అధికారిని హత్యచేసినట్లు అన్నయ్య అన్నాడు అందుకే చెప్తున్నాను

ప్ర : శశి....వెనకంజ వేయటం మావంశానికిలేదు. ఈ కొబ్రాస్ గ్యాంగ్‌నే గడగడలాడించినా సింహం మానాన్న

శ : ప్రతాప్

ప్ర : ఆపోలీసు ఆఫీసర్ ఎవరో కాదు శశి. పోలీసు డిపార్ట్‌మెంట్‌లో సింహస్వప్నంగా పేరు తెచ్చుకున్న అగ్నిహోత్ర నాడు జన్మించిన తండ్రి

శ : ప్రతాప్

ప్ర : మానాన్న తాళ్ళతో కట్టేసి మాకుతుపాకి గురిపెట్టి మాఅమ్మను మానభంగంచేసి చంపేరు. కొబ్రాస్‌గ్యాంగ్

శ : ప్రతాప్ ఇంత విషయం నీకడుపులో ఉంచనుకోలేదు. కొబ్రాస్ చీకటి సామ్రాజ్యాన్ని చేదించటం నీవల్ల కానిపని

ప్ర : కొబ్రాస్ చీకటి రాజ్యాన్ని పెకిలించటానికే అవతరించిన రాజాప్రతాప్

శి : వాడితో పోరాటం అంటే ప్రాణాలతో చెలగాటం అనుకుంటా
ప్ర : వాడిని పట్టుకుంటాను ఎక్కడదాగినా మట్టుపెడతా. ఈ పోరాటంలో నాకేమైన జరిగితే
శి : నా ప్రాణం నీతో పోతుంది
ప్ర : శిరి నేను చాలా అదృష్టవంతుడ్ని
శి : లేదు ప్రతాప్ నేను చాలా అదృష్టవంతురాలును నీకౌగిలినాకు కంచుకవచం లాంటిది, అది కావాలినాకు (కౌగిలించుకుంటుంది)
ప్ర : ఈప్రియురాలు ఒకసారి అలోకాపిక తీసుకపోతే
శి : గాడిదగుడ్డు ఏంకాదు
